## క్లుప్తంగా

### తైక్వాండో క్రీడాకారులకు బ్లాక్‌బెల్టుల ప్రదానం



నిజామాబాద్‌నాగారం: తైక్వాండోలో బ్లాక్ బెల్టులు సాధించిన క్రీడాకారులకు జిల్లా జడ్జి భరతలక్ష్మి చేతుల మీదుగా బాక్లబెల్టులను శుక్రవారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జడ్జి క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో తైక్వాండో ప్రధాన కార్యదర్శి, కోచ్ మనోజ్ కుమార్, గంగాధర్, గోపికష్ణ, రిత్విక, భవ్యశ్రీ, ప్రవస్తిక, తనిష్క, కోచ్ మనోజ్ కుమార్ పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలి



బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

మోపాల్: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని సిర్పూర్ జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం వి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని సిర్పూర్‌లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులు చేపడుతున్న ప్రదేశానికి వెళ్లి తల్లితండ్రులకు అవగాహన కల్పించారు. అలాగే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులు, తదితర అంశాలను వివరించారు. అదేవిధంగా ముదక్‌పల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్, పుష్ప, ప్రేమ్‌లాల్, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



ఏడీకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నిజామాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలో ఎలాంటి అనుమతి లేకుండా అడ్మిషన్లు నిర్వహిస్తున్న ఓ ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐఎస్‌ఎఫ్ నాయకులు డీఈవో కార్యాలయంలో ఏడీ నాగజ్యోతికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రఘురాం, అంజలి, నవీన్ కృష్ణ, రమేశ్, కార్తిక్, రంజిత్ పాల్గొన్నారు.

### బస్టాండ్‌ను తనిఖీ చేసిన డీఎం

సిరికొండ: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను నిజామాబాద్–1 డిపో మేనేజర్ బీఎస్ ఆనంద్ శుక్రవారం తనిఖీ చేశారు. బస్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యాలపై ఆరా తీశారు. బస్సులో ప్రయాణిస్తున్న చిన్నారులకు, విద్యార్థులకు పెన్నులను బహూకరించారు. కంట్రోలర్ లింగం ఉన్నారు.


### ఉపాధ్యాయులకు కొనసాగుతున్న శిక్షణ



అవగాహన కల్పిస్తున్న ఎడ్యుకేటర్లు

మోపాల్: నగరశివారులోని బోర్గాం(పి) జెడ్పీ ఉన్నత పాఠశాలలో గణితం, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులకు 4వ రోజు శిక్షణ శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు షీ టీమ్ బృందం, హెల్త్ ఎడ్యుకేటర్లు ప్రత్యేక తరగతులు నిర్వహించారు. హెల్త్ ఎడ్యుకేటర్ స్వామి సులోచన బాలికల్లో కౌమార దశ మార్పులు, పౌష్టికాహారం, లైంగిక వేధింపులు, జాగ్రత్తలు వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులకు రాష్ట్ర రిసోర్స్ పర్సన్ సుభాష్ పలు అంశాలపై వివరించారు. సాంఘిక శాస్త్ర బోధనలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పరిష్కార మార్గాలు సూచించారు. అలాగే ట్రైనింగ్ తరగతులు పరిశీలించారు. కోర్సు సెంటర్ ఇన్‌చార్జి, పాఠశాల హెచ్‌ఎం శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### బాధితుడికి ఎల్‌వోసీ అందజేత



ఇందల్వాయి: మండలంలోని గన్నారం గ్రామా నికి చెందిన మేదరి భూమేశ్వర్ వెన్నుపూస సమస్యతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వారికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున వారి కుటుంబ సభ్యులు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని కలిశారు. చికిత్స కోసం డబ్బులు లేనందున వారికి నిమ్స్ ఆస్పత్రిలో చికిత్సకు అవసరమయ్యే సీఎంఆర్‌ఎఫ్ నుంచి డబ్బులు ఇప్పించడానికి రూ.4 లక్షల ఎల్‌వోసీ కాపీని ఎమ్మెల్యే శుక్రవారం అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమ నిర్మాణాలను తొలగించాలి



పారిశుధ్య సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ దిలీప్‌కుమార్



కార్మికుల హాజరును పరిశీలిస్తున్న కమిషనర్

- మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్
- పారిశుధ్య పనుల పరిశీలన

నిజామాబాద్ సిటీ: రోడ్డును ఆక్రమిస్తూ నిర్మించిన నిర్మాణాలను తొలగించాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందిని మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం కార్పొరేషన్ పరిధిలో కొనసాగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. డివిజన్ 28, 60, 4, 18 డివిజన్లలో పనులను తనిఖీ చేశారు. సర్కిల్–3లో పారిశుధ్య సిబ్బంది హాజరును పరిశీలించారు. సిబ్బంది గైర్హాజరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

చెత్త నిల్వ లేకుండా చూడాలని సూచించారు. డి54 కెనాల్‌లో జరుగుతున్న పూడిక తీత పనులు, మాధవనగర్, కంఠేశ్వర్, లక్ష్మీప్రియనగర్, పాంగ్ర, బోర్గాం, అర్సపల్లి, ఖిల్లా చౌరస్తా ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. నగర పరిధిలో వర్షాకాలంలో వర్షపు నీరు నిల్వకాకుండా మురుగు కాలువలను శుభ్రపరచాలని సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ వెంట ఏఎంసీ జయకుమార్, సూపర్‌వైజర్ సాజిద్ అలీ, ఇన్‌స్పెక్టర్లు మహిపాల్, షాదుల్లా, సునీల్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలి



మహేందర్ మృతికి మౌనం పాటిస్తున్న విద్యుత్ ఉద్యోగులు

**ఎన్‌పీడీసీఎల్ ఎస్‌ఈ ఆర్ రవీందర్**

సుభాష్‌నగర్ : విద్యుత్ పనులు చేసే సమయంలో సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్‌పీడీసీఎల్ ఎస్‌ఈ ఆర్ రవీందర్ సూచించారు. నగరంలోని వర్నిరోడ్‌లో ఉన్న పవర్‌హౌస్ సమావేశపు హాల్‌లో ఏఎల్‌ఎం మహేందర్ అకాల మరణానికి సంతాపం వ్యక్తంచేస్తూ శుక్రవారం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎస్‌ఈ రవీందర్ మాట్లాడుతూ విద్యుత్ సమస్యలు తలెత్తిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారమివ్వాలని తెలిపారు.

ఉద్యోగులు, సిబ్బంది సైతం సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని విద్యుత్ పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డీఈలు ఎం శ్రీనివాస్, రమేశ్, వెంకటరమణ, ఏవో శ్రీనివాస్, జేఏసీ నాయకులు రఘునందన్, తోట రాజశేఖర్, రాజేందర్, కాశీనాథ్, సురేశ్ కుమార్, శ్రీధర్, రాజేందర్, నగేశ్ కుమార్, చంద్రశేఖర్, చెన్నయ్య, పవర్‌హౌస్ విద్యుత్ ఇంజినీర్లు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



తిర్మన్‌పల్లిలో అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

నిజామాబాద్ రూరల్: ప్రజలు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మండల వైద్యాధికారి స్నేహ సూచించారు. శుక్రవారం అంతర్జాతీయ డెంగీ, మలేరియా నివారణ దినోత్సవాలను పురస్కరించుకొని తిర్మన్‌పల్లిలో ఉపాధి హామీ కూలీలకు క్షేత్రస్థాయిలోకి వెళ్లి అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో ఉన్న నీటి నిల్వలను పారబోసి, పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు అఖిల్ అలీ, మధుకర్, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## మొబైల్ వీడి.. ఆటలు ఆడాలి



టోర్నీ విజేత జట్టుకు బహుమతులు అందజేస్తున్న ఎస్సై షరీఫ్

డిచ్‌పల్లి: యువత మొబైల్ ఫోన్లకు అలవాటు పడి విలువైన కాలాన్ని వృథా చేసుకుంటున్నారని, ఇకనైనా వాటిని వీటి ఆటలపై దృష్టి సారించాలని డిచ్‌పల్లి ఎస్సై ఎండీ షరీఫ్ సూచించారు. మండలంలోని ఘన్‌పూర్‌లో గత నెల 20న ప్రారంభమైన ఘన్‌పూర్ ప్రీమియం లీగ్(జీపీఎల్) టీ–20 క్రికెట్ పోటీలు గురువారం రాత్రి ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి హాజరైన ఆయన టోర్నీ విజేత వాసరి సాయినాథ్ జట్టుకు కప్పుతో పాటు బహుమతులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు బానిసగా ఉండాలని సూచించారు. ఘన్‌పూర్ యూత్ సభ్యులు మంచి ఆలోచనతో వేసవి సెలవుల్లో యువత మత్తుకు, మొబైల్ గేమ్స్‌కు అలవాటు పడకుండా గత 14 ఏళ్లుగా అందరిని ఏకం చేసి టోర్నీ నిర్వహించడం అభినందనీయమన్నారు. పదోతరగతిలో మంచి మార్కులు సాధించిన ఘన్‌పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థిని స్వాతిని ఎస్సై ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు కర్ని గంగాధర్, రామకృష్ణ, హరీశ్, నరేశ్, శ్రీకాంత్, గంగామోహన్, పృథ్వీ, రమణ, వీడీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### డెంగీ వ్యాధిపై అవగాహన ర్యాలీ



ధర్పల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది

ఇందల్వాయి: జాతీయ డెంగీ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో వైద్య సిబ్బంది శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి తుకారాం రాథోడ్ మాట్లాడుతూ..ప్రజలు డెంగీ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హెచ్‌ఈవో శంకర్, ఆయుష్ వైద్య అధికారి భువన తదితరులు పాల్గొన్నారు.

**ధర్పల్లిలో..**

ధర్పల్లి: ధర్పల్లి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ డెంగీ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. ప్రజలు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ కృష్ణ, నర్సింగ్ ఆఫీసర్ అరుణ లత, హెల్త్ సూపర్‌వైజర్ భూలక్ష్మి, సిబ్బంది పద్మ, మురళి, సురేశ్, సంతోష్, వాజిద్, నరేందర్, లత, పద్మ, పూజా, మల్లేశ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ జీలుగ విత్తనాల పంపిణీ



బర్ధిపూర్‌లో విత్తనాలను పంపిణీ చేస్తున్న చైర్మన్

డిచ్‌పల్లి: మండలంలోని డిచ్‌పల్లి, బర్ధిపూర్ సొసైటీల ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా సొసైటీల చైర్మన్లు రాంచందర్, రామకృష్ణ మాట్లాడుతూ.. వర్షాలు కురిసిన తర్వాతే రైతులు జీలుగ విత్తనాలను నాటుకోవాలని సూచించారు. జీలుగ విత్తనాలు కావాల్సిన రైతులు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్‌కార్డు జిరాక్సులతో సొసైటీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవోలు సతీశ్, అశ్రిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గ్యానాజీ గంగారెడ్డి, దేవకరుణ, నాయకులు పి శ్రీనివాస్, గంగాధర్, నర్సయ్య, న్యాస రాజేశ్వర్, శ్రీనివాస్‌గౌడ్, రైతులు పాల్గొన్నారు.

**నేడు సిరికొండలో..**

సిరికొండ: సిరికొండ తూంపల్లి సొసైటీలో గడ్కోల్ సెల్ పాయింట్‌లో జీలుగ విత్తనాలను శనివారం పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి నర్సయ్య శుక్రవారం తెలిపారు. జీలుగ విత్తనాలు కావాల్సిన వారు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్‌లతో కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలి



బాడ్సిలో మార్కింగ్ చేసిన ఎంపీడీవో



సిరికొండలో మంజూరు పత్రాలను అందజేస్తున్న నాయకులు



మునిపల్లిలో మునిపల్లి సాయిరెడ్డి

మోపాల్: మండలంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని ఎంపీడీవో రాములు నాయక్ సూచించారు. మోపాల్ మండలంలోని బాడ్సి, అమ్రాబాద్, కులాస్‌పూర్, న్యాల్‌కల్, వడ్డెర కాలనీ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. అనంతరం మార్కింగ్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియలో భాగంగా బేస్‌మెంట్ లెవల్ పనులు పూర్తయిన వెంటనే తొలి విడత బిల్లులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతాయన్నారు. జీపీ కార్యదర్శులు స్వరూప, కృష్ణవేణి, హనుమాన్ రాజ్, మల్లేశ్, నర్సింహులు, స్థానిక నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

**సిరికొండలో**

సిరికొండ: మండల కేంద్రంతోపాటు చీమనపల్లి, పందిమడుగు గ్రామాల్లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. సిరికొండలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేగాం సాయన్న, గ్యామ శోభన్, రమేశ్, దిగంబర్, రాము, చీమన్‌పల్లిలో రాజేందర్ రెడ్డి, జితేందర్ సింగ్ శ్రీనివాస్, నందిలాల్ తదితరులు పాల్గొన్నారు.

**మునిపల్లిలో..**

జక్రాన్‌పల్లి: ప్రతి ఒక్కరూ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలని ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి పేర్కొన్నారు. జక్రాన్‌పల్లి మండలంలోని మునిపల్లి, లక్ష్మాపూర్, నల్లగుట్ట తండా గ్రామాల్లో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను సాయిరెడ్డి పంపిణీ చేశారు. మునిపల్లిలో 30, లక్ష్మాపూర్‌లో ఏడుగురు, నల్లగుట్ట తండాలో ఇద్దరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు. మునిపల్లి మాజీ సర్పంచ్ చిన్న సాయి రెడ్డి, రొయ్యల నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

**రాంపూర్‌లో..**

డిచ్‌పల్లి: పేదల సొంతింటి కల నెరవేర్చేందుకే ప్రభుత్వం అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందని డిచ్‌పల్లి ఎంపీడీవో లింగం నాయక్ అన్నారు. మండలంలోని రాంపూర్‌లో ఐదుగురు లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు స్థానిక నాయకులతో కలిసి ఎంపీడీవో ముగ్గు వేసి భూమిపూజ చేశారు. రాంపూర్‌లో వంద మంది ఇళ్లు లేని లబ్ధిదారులను గుర్తించి ప్రతిపాదనలు పంపించగా అందులో 33 మందికి ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పి శ్రీనివాస్, కె గంగాధర్, సీహెచ్ నర్సయ్య, రాంచందర్, దత్తాద్రి, పంచాయతీ కార్యదర్శి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

**ధర్మారంలో..**

నిజామాబాద్‌రూరల్: మండలంలోని ధర్మారం గ్రామంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కుమార్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో జీపీ కార్యదర్శి కార్తీక, నాయకులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సంకష్టహర చతుర్థి పూజలు



శ్రీలక్ష్మీగణపతి ఆలయంలో..

నిజామాబాద్ రూరల్: నగరంలోని గణపతి ఆలయాల్లో సంకష్టహర చతుర్థిని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సార్వజనిక్ గణేష్ మండలి, మహాగణపతి ఆలయం, గాయత్రినగర్‌లోని సిద్ధివినాయక స్వామి దేవాలయం, బోర్గాం శివారులోని శ్రీలక్ష్మీ గణపతి మహా ఆలయంలో, మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న శుభం కరోతి గణపతి ఆలయంలో సంకష్టహర చతుర్థి సందర్భంగా పంచామృతాభిషేకం, గరికపూజ, సింధూరం సమర్పణ చేశారు. అలాగే బోర్గాం శివారులో నెలకొన్న లక్ష్మీగణపతి మహా ఆలయంలో మూల విగ్రహానికి నవవిధ వస్తువులతో ప్రత్యేక ఉపనిషత్తులతో అభిషేకం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు అరుణ్ కుమార్ శర్మ, చిలుముల భూషణ్‌చారి, చిటిమెల్ల హరిప్రసాద్ గుప్తా, అర్చకులు సంజయ్‌శర్మ, అమందు శ్రీనివాస్, కొరడి భూపాల్, బుస్సాపూర్ శంకర్, వెంకట్రాములు, మారుతి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### ఆలయానికి నిధుల మంజూరుపై హర్షం

డిచ్‌పల్లి: రాంపూర్ గ్రామంలోని శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయ నిర్మాణానికి దేవాదాయ శాఖ ద్వారా రూ.28 లక్షల నిధులు మంజూరు కావడంపై వీడీసీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. రెండేళ్లుగా నిధులు లేక ఆలయ నిర్మాణ పనులు మధ్యలోనే ఆగిపోయాయని, ఈ విషయం రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. త్వరలోనే ఆలయ నిర్మాణ పనులను ప్రారంభిస్తామని వీడీసీ సభ్యులు తెలిపారు.

### నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

- సీపీ సాయిచైతన్య



ఖలీల్‌వాడి: నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో కీలకమని సీపీ సాయిచైతన్య అన్నారు. శుక్రవారం నగరంలోని ఆరో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన 30 సీసీ కెమెరాలను సీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల ప్రాముఖ్యత, వాటి వల్ల కలిగే ఉపయోగాలను ప్రజలకు వివరించారు. సీసీ కెమెరాలు ప్రజలకు భద్రతా భావాన్ని కలిగిస్తాయని అన్నారు. కార్యక్రమంలో ఏసీపీ రాజావెంకట్ రెడ్డి, సౌత్ సీఐ సురేశ్ కుమార్, ఎస్సైలు వెంకట్ రావు, శ్రీనివాస్, సిబ్బంది, దాతలు పాల్గొన్నారు.

### బంగారం ధరలు (10గ్రాములు)

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 96,400 | వెండి(కిలో) | 1,01,500 |
| 22 క్యారెట్స్ | 88,985 | – నిజామాబాద్ బిజినెస్ | |

### మాంసం ధరలు

| | | | |
|---|---|---|---|
| చికెన్ | ధరలు (కిలోకు) | డ్రెస్డ్ | 180 |
| | | లైవ్ | 140 |
| స్కిన్‌లెస్ | 200 | మటన్ | 800 |

### కూరగాయల ధరలు(రూ.)

| | హోల్‌సేల్ | రిటైల్ | | హోల్‌సేల్ | రిటైల్ |
|---|---|---|---|---|---|
| టమాట | 8 | 15 | క్యాప్సికం | 40 | 80 |
| బెండకాయ | 30 | 50 | గాజరుగడ్డ | 30 | 60 |
| బీరకాయ | 50 | 80 | పచ్చిమిర్చి | 30 | 50 |
| దొండకాయ | 25 | 50 | దోసకాయ | 20 | 40 |
| చిక్కుడుకాయ | 150 | 200 | ఆలుగడ్డ | 20 | 40 |
| కాకరకాయ | 30 | 50 | గోబిగడ్డ | 10 | 20 |
| వంకాయ | 30 | 60 | గోబిపువ్వు | 30 | 50 |
| పాలకూర | 25 | 50 | బీట్‌రూట్ | 25 | 50 |
| మెంతికూర | 50 | 80 | కరివేపాకు | 40 | 60 |
| కొత్తిమీర | 40 | 60 | చామగడ్డ | 60 | 80 |
| పుదీనా | 40 | 60 | గోరుచిక్కుడు | 40 | 60 |

–సుభాష్‌నగర్

### సినిమాలు

**ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)**
- స్క్రీన్–1 సింగిల్(తెలుగు)–1.30, 7.30
- లెవన్(తెలుగు–2డీ)–4.40, 10.30
- స్క్రీన్–2 సింగిల్(తెలుగు)–11.00,4.30,10.30
- హిట్(తెలుగు)–1.30, 7.20
- స్క్రీన్–3 మిషన్ ఇంపాజిబుల్(తెలుగు2డీ)–10.20, 4.30, 7.30
- మిషన్ ఇంపాజిబుల్(ఇంగ్లీష్ 2డీ)–1.30, 10.40

**పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)**
- స్క్రీన్–1 మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)–10.10, 4.25, 10.40
- సింగిల్(తెలుగు)–1.40, 7.55
- స్క్రీన్–2 డెవిల్స్ డబుల్ నెక్స్ట్ లెవెల్(తెలుగు)–11.15, 10.50
- లవ్‌లీ–(3డీ తెలుగు)–2.05
- సింగిల్(తెలుగు)–4.35
- మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)–7.20
- స్క్రీన్–3 లెవన్(తెలుగు)–11.40
- శుభం(తెలుగు)–2.35, 8.05 –23(తెలుగు)–5.15
- ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్(ఇంగ్లిష్)–10.45
- స్క్రీన్–4 ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్(తెలుగు)–11.20, 1.50, 7.35
- హిట్(తెలుగు)–4.20, 10.05

**లలితామహల్** ఎలెవెన్(తెలుగు) **దేవి** సింగిల్
**నటరాజ్** జగదేకవీరుడు అతిలోకసుందరి
**విజయ్** హిట్

## సంక్షిప్తం

### 'చలో ముధోల్' విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న అజయ్

నిజామాబాద్‌నాగారం: బౌద్ధ పౌర్ణమి రోజున దళితులు బుద్ధ విగ్రహాన్ని ఆవిష్కరిస్తే, దళితులపై దాడి చేసినందుకు నిరసనగా చేపట్టిన చలో ముధోల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు అజయ్ అన్నారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. భీమ్ ఆర్మీ రాష్ట్ర అధ్యక్షులు వనం మహేందర్ ఆదేశాల మేరకు, నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గంలోని, భోగరాం గ్రామంలో మే 12న బౌద్ధ పౌర్ణమి రోజున, దళితులు బుద్ధ విగ్రహాన్ని ఆవిష్కరించారన్నారు.దీన్ని జీర్ణించుకోలేని మనువాదులు, దళితులపై దాడి చేసి, అక్కడి నుంచి బుద్ధ విగ్రహాన్ని ముధోల్ తహసీల్ కార్యాలయానికి తరలించడం దారుణమన్నారు. దళితులపై దాడులకు పాల్పడ్డ మనువాదులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 19వ తేదీన భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో ముధోల్ పట్టణంలో నిర్వహించే శాంతి ర్యాలీకి ఆదిలాబాద్, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్ జిల్లాలకు చెందిన వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, భీమ్ ఆర్మీ సైనికులు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు, నిజామాబాద్ నిర్మల్ జిల్లాల ఇన్ చార్జి టీఎస్ రమేశ్ రావణ్, భీమ్ ఆర్మీ యువ నాయకులు కె.అనిల్, ప్రధాన కార్యదర్శి బత్తుల కిష్టయ్యలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సుభాష్‌నగర్: నగరంలోని పలు ప్రాంతల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్–1, 2 ఏడీఈలు ఆర్ చంద్రశేఖర్, ఆర్ ప్రసాద్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో మూడవ శనివారం సబ్‌స్టేషన్ల నిర్వహణ కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అన్నారు. 33/11 కేవీ తిలక్‌గార్డెన్, సుభాష్‌నగర్, దుబ్బ, న్యూ హౌసింగ్ బోర్డు, ముబారక్‌నగర్, పవర్ హౌస్ కంపౌండ్, మిర్చి కంపౌండ్, అర్సాపల్లి, వినాయక్‌నగర్, బోర్గాం(పి) సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

### డిచ్‌పల్లి తహసీల్దార్ బదిలీ

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి మండల తహసీల్దార్ ప్రభాకర్ బదిలీ అయ్యారు. గత ఎన్నికల సమయంలో 2024 ఫిబ్రవరిలో కోటగిరి మండలం నుంచి డిచ్‌పల్లి మండలానికి ఆయన బదిలీపై వచ్చారు. ఎన్నికల విధుల్లో భాగంగా నిజామాబాద్ జిల్లాకు వచ్చిన తహసీల్దార్ లను ప్రభుత్వం తిరిగి వారి జిల్లాలకు పంపిస్తోంది. ఇందులో భాగంగా డిచ్‌పల్లి తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన ప్రభాకర్ ను బదిలీ చేస్తున్నట్లు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు ఉత్తర్వులు జారీ చేసినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.